## చింతలేని జీవితం గడుపుతున్నాం..



నర్సంపేట, నవంబర్ 24: సీఎం కేసీఆర్ పాలనలో కరెంట్ సరఫరా సరిగా ఉండటంతో ప్రస్తుతం చింతలేకుండా జీవిస్తున్నాం. మాది పెద్ద కుటుంబం. అందరం వ్యవసాయం మీద ఆధారపడేటోళ్లం. తెలంగాణ రాష్ట్రం రాక ముందు వ్యవసాయం చేయాలంటే ఎన్నో సమస్యలు, ఇబ్బందులుండేవి. ఎవరికి చెప్పినా అందరి పరిస్థితి ఒకేలా ఉండేది. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా కుటుంబానికి బెంగ లేకుండా పోయింది. ఎందుకంటే వ్యవసాయంలో ముఖ్యమైనవి నీళ్లు. అవి కావాలంటే కరెంటు కావాలి. కరెంటు లేకపోతే ఏ పని కాదు. గతంలో మోటర్ ఆన్ చేస్తే నీళ్లు కొంచెం దిగువకు పోయేసరికి కరెంట్ పోయేది. ఇట్లా చాలా ఇబ్బందులు పడేవాళ్లం. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కరెంట్ 24 గంటలు ఉంటున్నది. పొలం మొత్తం తడుస్తున్నది. హాయిగా పనులు చేసుకుంటున్నాం. **- మురహరి రవి, అమీనాబాద్, నర్సంపేట మండలం**

## ధరణి పోతే రైతులు పాతాళానికి పోతరు



నర్సంపేట, నవంబర్ 24: కాంగ్రెస్ పార్టీ ధరణిని తొలగిస్తామనడం దారుణం. ధరణి వల్లే రైతులకు మేలు జరుగుతున్నది. భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి మేలు చేసిండు. ఇప్పుడు భూమి కొనడం, అమ్మడం ఇట్టే జరుగుతున్నది. పహాణీ కావాలంటే ఆన్‌లైన్‌లో క్షణాల్లో తీసుకుంటున్నాం. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. 'భూమాత'తో రైతులు మళ్లీ పాతాళానికి పోవడం ఖాయం. కాంగ్రెస్ సర్కారు హయాంలో రైతులు పడ్డ గోస అందరికీ తెలుసు. గ్యారెంటీ స్కీంల పేరుతో ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తున్నది. ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి. మా మద్దతు బీఆర్ఎస్‌కే ఉంటుంది.

**- కుండె మల్లయ్య, చెన్నారావుపేట**



# అభివృద్ధిని చూసి ఓటేయండి

- సంక్షేమాన్ని పట్టించుకోని దద్దమ్మలతో జాగ్రత్త
- అబద్ధాలు ఆడుతున్న బీజేపీ, కాంగ్రెస్
- ఆ పార్టీల నాయకులను తరిమికొట్టాలి
- కోటను సమగ్రంగా అభివృద్ధి చేశా
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్



దేశాయిపేటలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

ఖిలావరంగల్, నవంబర్ 24: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ కోరారు. వరంగల్ 38వ డివిజన్ ఖిలావరంగల్‌లో శుక్రవారం కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మద్దతుగా మహిళలు బతుకమ్మ, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను సమగ్రంగా అభివృద్ధి చేశానన్నారు. తెలంగాణ రాక ముందు అసమర్థులు పాలించడం వల్ల కోట అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ దిశగా సాగుతున్న తరుణంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు అభివృద్ధికి అడ్డుపడి ప్రజలను గోస పెట్టాలని చూస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రచారానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమికొట్టాలని ప్రజలను కోరారు. వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు డిపాజిట్ల కోసం కొట్లాడుతున్నాయని ఎద్దేవా చేశారు. పూటకో మాట మార్చే బీజేపీ నాయకుడు.. రేపు ప్రజలను వదిలి ఎక్కడి పోతాడో తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, బీఆర్ఎస్ నాయకులు రాజనాల శ్రీహరి, తోట హరీష్, ఇనుముల మల్లేశం, దిద్దిగల సోమేశ్వర్, సులుగం గోపాల్, మిట్టపెల్లి వెంకటేశ్వర్లు, కొప్పుల క్రాంతి, బొల్లం కార్తీక్, సులుగం అశోక్, రావుల రాజేశ్, పోశాల రాజేశ్, పోశాల రాజు, గాదె మధు, తోటకూరి చేరాలు, మధు, రవి, దర్శన్, పెద్దోజు సాయి, కట్ట మల్లు, అనుమాసు సత్యం పాల్గొన్నారు.

### నరేందర్ ప్రచార ర్యాలీ..

పోచమ్మమైదాన్: వరంగల్ దేశాయిపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారం చేశారు. వాడవాడలా కారు గుర్తుకు ఓటు వేయాలనే నినాదాలు మార్మోగాయి. దేశాయిపేటలో యాదవులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున కదలివచ్చి బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. యాదవులు ఎమ్మెల్యేకు గొంగడి కప్పి, గొర్రెపిల్లను అందించారు. గత పాలకులు దేశాయిపేటను గాలికొదిలేస్తే తాను భుజాన వేసుకుని ఎంతో అభివృద్ధి చేశానని నన్నపునేని అన్నారు. ఈ ప్రాంతంలోని అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని తెలిపారు. రజకులు, ముదిరాజ్ కులస్తులు నిర్మించుకున్న ఆలయాలకు తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో హస్తకళల చైర్మన్ బొల్లం సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే దొనెపూడి రమేశ్‌బాబు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ పోలా నటరాజ్, పార్టీ నాయకుడు రాజనాల శ్రీహరి, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బస్వరాజు కుమారస్వామి, సురేశ్‌జోషి, ఎండీ పుర్ఖాన్, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్, అధ్యక్షుడు సోల రాజు, రాంభీయాదవ్, రాజు పటేల్, నట్ట నారాయణ, పొగాకు సదానందం, అంకతి రవి, సాయిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.



ఖిలావరంగల్‌లో మహిళలతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే నరేందర్

### మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట

గిర్మాజీపేట: మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు పెద్దపీట వేసిందని, మైనార్టీల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. మండిబజార్‌లోని వివిధ ప్రార్థనా మందిరాలకు వెళ్లి ముస్లింలను కలిశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ నేత మసూద్, మైనార్టీ నేత మస్తాన్ పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయాలి

- బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలి
- తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఇంటింటా ప్రచారంలో ఓట్లు అభ్యర్థించిన నేతలు

కరీమాబాద్/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా, నవంబర్ 24: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్పొరేటర్ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు మైనార్టీ కాలనీల్లో అండర్ రైల్వేగేట్ మైనార్టీ ఇన్‌చార్జి ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాషుఖ్, హసన్‌అలీబేగ్, దస్తగిరి పాల్గొన్నారు. నన్నపునేని గెలుపు కోరుతూ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన విస్తృత ప్రచారం చేశారు. 25, 26, 28, 33వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, శ్రీపతి శ్రీహరి, జన్ను శ్యామ్, మీరిపెల్లి వినయ్‌కుమార్, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, కర్నె నరేశ్, జన్ను అనిల్, జంగెటి సుకన్య, ఎం కృష్ణంరాజు, జన్ను కరుణాకర్, జన్ను రవి, ఎండీ ఫర్వీన్, ఎండీ నాయజ్ పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ 36వ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య ఆధ్వర్యంలో జ్యోతి బసునగర్‌లో బూత్ కమిటీ నాయకుడు గడల రమేశ్ యాదవ్, పుప్పాలగుట్టలో ఎండీ ఫిరోజ్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సర్కారు డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేసిందని, ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. కారు గుర్తుకు ఓటు వేస్తే డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని కోరారు.

### కేసీఆర్ బీమాతో ప్రజలకు ధీమా..

కాశీబుగ్గ/పోచమ్మమైదాన్/ఖిలావరంగల్: సీఎం కేసీఆర్ పేద, మధ్య తరగతి ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీమా పథకంతో ప్రతి కుటుంబం ధీమాగా ఉంటుందని మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి అన్నారు. నన్నపునేని గెలుపు కోరుతూ 20వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న నరేందర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ ఇక్బాల్, పెండ్యాల సోనుబాబు, కట్కూరి సాయి, కడారి రవి, చిమ్మని సంతోష్, చిమ్మని గోపి పాల్గొన్నారు. 22వ డివిజన్ రామకృష్ణ కాలనీలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నన్నపునేనిని గెలిపించాలని కోరుతూ దివ్యాంగులు పడమర కోటలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ బైరబోయిన ఉమ ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్, బండి చక్రపాణి, సతీశ్, రాజు, వేణు, గోపాల్, రమేశ్, వేణు, ధనలక్ష్మి, కళావతి, సరిత పాల్గొన్నారు.




కోటలో దివ్యాంగుల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బైరబోయిన ఉమ




కరీమాబాద్: మైనార్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంఏ జబ్బార్, ముస్లింలు



గిర్మాజీపేట: 26వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు



జ్యోతిబసు నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



పోచమ్మమైదాన్: 22వ డివిజన్ రామకృష్ణకాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి